సైబర్‌నేరాల నివారణ కోసం 'ప్రొటెక్ట్'

ప్రారంభించిన సీపీ అవినాశ్ మహంతి

సిటీబ్యూరో, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): పెరుగుతున్న సైబర్‌నేరాల నివారణ కోసం సైబరాబాద్ పోలీసులు ప్రొటెక్ట్ పేరుతో ప్రజలలు అవగాహన కలిగించేందుకు ఎస్‌సీఎస్‌సీ(సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్)తో కలిసి ప్రొటెక్ట్ అనే కొత్త కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అవినాశ్ మహంతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు అతి వేగంగా పెరుగుతూ సమాజానికి నేడు సవాళ్లు విసురుతున్నాయన్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు అందరూ కలిసి కట్టుగా ముందుకు రావాలన్నారు. సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రొటెక్ట్ (ప్రివెంటింగ్ రిస్క్‌స్ ఆన్‌లైన్ త్రూ ఎడ్యుకేషన్, కోలబ్రేషన్, అండ్ ట్రైనింగ్) అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. సైబర్‌నేరాలపై విస్తృతంగా ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. డిజిటల్ అరెస్ట్‌లని ప్రజలకు మరింత అవగాహన కల్పించడంతో నేరం జరిగితే 1930కు సమాచారం ఇవ్వడం సైబర్‌క్రైమ్ హెల్ప్ నెంబర్ తదితర అంశాలపై విస్తృతంగా ప్రజలలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఇందు కోసం రేపటి నుంచి మెగా అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

మృతదేహాన్ని చెత్తకుప్పలో పడేసిన యజమాని

బొల్లారం, డిసెంబర్ 17: నిర్మాణంలో ఉన్న భవనానికి నీళ్లు కొడుతూ జారి పడి ఓ కార్మికుడు మృతి చెందగా, సదరు యజమాని ఆ మృతదేహాన్ని చెత్తకుప్పలో పడేసి వెళ్లిపోయిన ఘటన బోయిన్‌పల్లిలో జరిగింది. బోయినపల్లి సీఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్ జిల్లా మహబూబాద్ జిల్లాకు చెందిన యాకయ్య(55)తన భార్య సావిత్రితో కలిసి ఓల్డ్ బోయిన్‌పల్లి అంజయ్య నగర్‌లో నివాసముంటున్నారు. ఈ క్రమంలో యాకయ్య ఇంటి సమీపంలో ఓ భవన నిర్మాణంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 16న సాయంత్రం భవనానికి నీళ్లు కొట్టే క్రమంలో నాలుగో అంతస్తు నుండి కాలు జారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు..అయితే రెండు గంటల అనంతరం అక్కడికి వచ్చిన భవన యజమాని షేక్ జహంగీర్ అతను మృతి చెందినట్లు చూశాడు. దీనిపై పోలీసులకు, మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వకుండా జహంగీర్ ఘటనాస్థలం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న ఓ చెత్తకుప్పలో పడేసి వెళ్లిపోయాడు. మృతుడి భార్య సావిత్రి ఆందోళన చెంది ..తన భర్త కనిపించడం లేదంటూ జహంగీర్‌ను అడగగా.. ఎటువెళ్లాడో తనకూ తెలియదంటూ బదులిచ్చాడు. ఈ క్రమంలో ఓ గుర్తు తెలియని మృతదేహం చెత్తకుప్పలో పడిదని అటుగా వెళ్తున్న వాహనదారులు 100కు సమాచారం అందించగా పోలీసులు వచ్చి మృతదేహాన్ని స్వాధీనం పరిశీలించారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సావిత్రి చనిపోయింది తన భర్తేనని గుర్తించింది. పోలీసులు సీసీకెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. భవన యజమాని షేక్ జహంగీర్, అతని కుటుంబ సభ్యులు ఈ ఘటనపై పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా వారు ఈ నేరాన్ని ఒప్పుకున్నారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు.

బీపీ, మధుమేహం రోగికి ఒకేసారి కాలేయ, కిడ్నీ మార్పిడి

స్టార్ హాస్పిటల్ వైద్యుల ఘనత

శేరిలింగంపల్లి, డిసెంబర్ 17: బీపీ, డయాబెటిస్‌తో 8 ఏండ్లుగా బాధపడుతూ తీవ్ర అనారోగ్య సమస్యలతో క్లిష్ట పరిస్థితుల్లో హాస్పిటల్‌లో చేరిన ఓ వ్యక్తికి ఒకే సమయంలో కాలేయం, కిడ్నీ మార్పిడిని స్టార్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించి స్టార్ వైద్య బృందం మంగళవారం నానక్‌రాంగూడ స్టార్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఒంగోలుకు చెందిన ఉపాధ్యాయుడు సమ్మినేని రామారావు(54) 8 ఏండ్లుగా బీపీ, మధుమేహంతో బాధపడుతున్నాడు. కాగా, ఇటీవల రామారావు ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించడంతో నానక్‌రాంగూడలోని స్టార్ హాస్పిటల్‌లో చేరాడు. పూర్తిగా మూత్రం నిలిచిపోవడంతోపాటు బీపీ, షుగర్ దీర్ఘకాలిక వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్న అతడిని వైద్యులు పరీక్షించగా.. అతడి కిడ్నీ, లివర్ రెండు అవయవాలు మార్చాల్సిన పరిస్థితి నెలకొన్నది. దీంతో స్టార్ హాస్పిటల్ లివర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, లివర్ స్పెషలిస్టు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ మెంటర్ డాక్టర్ రవీంద్రనాథ్, నెఫ్రాలజీ విభాగ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నిపుణుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రామారావుకి లివర్, కిడ్నీలను ఇచ్చేందుకు తన కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వచ్చారు. రామారావు భార్య నాగవల్లి కిడ్నీ, కొడుకు కేశవ్ లివర్ ఇచ్చేందుకు అంగీకరించారు. దీంతో ఒకే సమయంలో రామారావుకి స్టార్ హాస్పిటల్‌లో లివర్, కిడ్నీ రెండు అవయవాల మార్పిడి అరుదైన శస్త్రచికిత్సను దాదాపు 12 నుంచి 14 గంటలు శ్రమించి స్టార్ వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. పది రోజులపాటు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంచిన రామారావు సాధారణ జీవితం గడిపేలా మెరుగైన వైద్యసేవల అనంతరం డిశ్చార్జి చేసినట్లు స్టార్ వైద్యులు పేర్కొన్నారు. రోగి రామారావుతోపాటు అతడి భార్య నాగవల్లి, కొడుకు కేశవ్ ఆరోగ్యం ఉన్నారని తెలిపారు. చాలా అరుదైన మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీని స్టార్ వైద్య బృందం పరస్పర సహకారంతో టీమ్ వర్క్‌తో ఈ అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసినట్లు తెలియజేశారు.

అవయవదానంపై అపోహలు వద్దు..

ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో చాలా మంది అవయవదానానికి ముందుకురావడం లేదని, చాలా మంది రోడ్డు ప్రమాదాల్లో బ్రెయిన్ డెడ్‌గా ఉన్నా సరైన అవగాహనలేక అవయవదానాలకు ఇష్టపడటం లేదని స్టార్ లివర్ ఇనిస్టిట్యూట్ చీఫ్ మెంటర్ డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా రోగి రక్త సంబంధీకులు, కుటుంబసభ్యులు మాత్రమే క్లిష్ట పరిస్థితుల్లో ఇలా ముందుకు వస్తున్నారని, అవయవమార్పిడికి దేశంలో అనేక అధునాతన సౌకర్యాలు, వైద్యసేవలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజల్లో అవయవదానాలపై అపోహలు ఉండటంతో ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని స్టార్ లివర్ ఇనిస్టిట్యూట్ చీఫ్ మెంటర్ డాక్టర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. శస్త్రచికిత్స చేయించుకొని కోలుకున్న రామారావు మాట్లాడుతూ.. తాను అత్యంత క్లిష్టపరిస్థితుల్లో ప్రాణంపై ఆశవదులుకొని హాస్పిటల్‌కు రావడం జరిగిందని, స్టార్ వైద్యబృందం తనకు, తన కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి తనకు పునర్జన్మను ప్రసాదించారని తెలిపారు. భార్య నాగవల్లి, కొడుకు కేశవ్‌లతో పాటు తనకు పునర్జన్మ ప్రసాదించిన వైద్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాలేయ, కిడ్నీ మార్పిడి జరిగిన తరువాత కోలుకొని కేక్ కట్ చేస్తున్న రామారావు

బైండ్ల కులాన్ని వెనకబడిన కులంగా గుర్తించాలి

సుల్తాన్‌బజార్,డిసెంబర్ 17. బైండ్ల కులాన్ని సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో వెనకబడిన కులంగా గుర్తించాలని హైదరాబాద్ బైండ్ల భవనీయ సంఘం జిల్లా అధ్యక్షులు ఏపూరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సుప్రీం కోర్టు నేపథ్యం లో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ బహిరంగ విచారణ హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2011లో జనాభా గణాంకాల ప్రకారం తెలంగాణలో 19వేల మంది బైండ్ల కులస్తులు మాత్రమే ఉన్నట్టుగా చూపించారని, అవి తప్పుడు లెక్కలు అని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బైండ్ల కులానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఏకసారూప్యత కలిగిన సమూహాలైన గ్రామ దేవతల పూజారులుగా రాణిస్తున్న బైండ్ల, పంబాల, కొలుపుల, ద్యావతి, అసాదుల, పోతరాజులను ఎస్సీ జాబితాలో చేర్చి 7 శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని కమీషన్‌కు ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు ఏపూరి యాదగిరి, ప్రతినిధులు వర్దల రాజేశ్, చిట్టం పల్లి కిరణ్‌కుమార్, ఉప్పునూతన నర్సింగ్‌రావు, లక్ష్మణ్ రావు, ప్రవీణ్ కుమార్, చక్రవర్తి, ఏపూరి శివకుమార్, నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న హైదరాబాద్ బైండ్ల భవనీయ సంఘం ప్రతినిధులు.

సైబరాబాద్‌లో 353 వాహనాలు వేలం

సిటీబ్యూరో, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసులు వివిధ కారణాలతో స్వాధీనం చేసుకున్న 353 వాహనాలను ఇంత వరకు ఎవరూ క్లెయిమ్ చేయకపోవడంతో వాటిని బహిరంగ వేలం వేయనున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలపై ఎవరికైనా అభ్యంతరం ఉంటే ప్రకటన వెలువడిన ఆరు నెలలోపు ఆయా వాహనాల యజమానులు, హైపోతికేషన్ ఉన్నవాళ్లు సంబంధిత పత్రాలతో కమిషనర్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ఈ వావాహనాలు ఉన్నాయని, వివరాలకు రిజర్వు ఇన్‌స్పెక్టర్ వీరలింగం (9490617317)ను సంప్రదించాలని లేదా సైబరాబాద్ పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో(www.cyberabadpolice.gov.in)లో వాహనాలను వివరాలు పరిశీలించుకోవచ్చని సూచించారు.

'ధన్వంతరి' ఎండీపై చర్యలు తీసుకోవాలి

కాచిగూడ,డిసెంబర్ 17: పెట్టుబడుల పేరుతో 3 వేల మందిని 1000 కోట్ల రూపాయల మేర మోసగించిన ధన్వంతరి ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్‌శర్మను చట్ట పరంగా శిక్షించాలని ధన్వంతరి ఫౌండేషన్ బాధితుల ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్ శర్మ డిమాండ్ చేశారు.మంగళవారం కాచిగూడ నుంచి సీసీఎస్ వరకు ధన్వంతరి ఫౌండేషన్ బాధితులు ర్యాలీగా బయలుదేరి సీసీఎస్ కార్యాలయం ముందు అందోళనకు దిగారు.ఈ సందర్భంగా కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అగ్రిగోల్డ్ కుంభకోణం కంటే ఇది చాల పెద్దదని తెలిపారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోని కేసును ఛేదించడానికి ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ధన్వంతరి ఫౌండేషన్‌లో ఐఏఎస్, ఐపీఎస్‌లను డైరెక్టర్లుగా నియమించుకుని పలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ధన్వంతరి ఫౌండేషన్ కార్యాలయాన్ని వెంటనే సీజ్ చేయాలని నగర పోలీస్ కమిషనర్‌ను కోరారు.

సీసీఎస్ కార్యాలయం ముందు అందోళన చేస్తున్న గిరిప్రసాద్‌శర్మ, ధన్వంతరి ఫౌండేషన్ బాధితులు

..జీవిత ఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): పదేళ్ల క్రితం.. మైనర్ బాలిక(16)ను కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితుడు దబ్బగోటి వెంకటేశ్(33)కు రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా, లింగ సముద్రం మండలం ఎర్రారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ మేస్త్రీ పనిచేయడానికి వనస్థలిపురానికి వలసవచ్చాడు. ఈ క్రమంలో మైనర్ బాలిక తల్లి కూలి పనులకు వెలుతున్న క్రమంలో నిందితుడు పరిచయం పెంచుకున్నాడు.వెంకటేశ్ తన అవసరం నిమిత్తం బాలిక తల్లి దగ్గర 2లక్షలు అప్పుగా తీసుకోగా దాని వడ్డీ కోసం బాలిక ఫోన్ చేసేది. ఈ క్రమంలో ఆ బాలికతో నిందితుడికి పరిచయం పెరిగింది. ఈ క్రమంలో బాలికకు పెళ్లి చేసుకుంటానని వెంకటేశ్ మాయమాటలు చెప్పి శారీరకంగా లొంగదీసుకున్నాడు. 2014 జనవరి 7న వెంకటేశ్ తన సొంత గ్రామానికి బాలికను తీసుకెళ్లి హత్య చేసి పారిపోయాడు.ఈ కేసులో న్యాయస్థానం నిందితుడికి యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

.. అదృశ్యం

అడ్డగుట్ట, డిసెంబర్ 17 : తుకారాంగేట్ ప్రాంతానికి చెందిన సుభాష్, సంగీత(36) భార్యాభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సుభాష్‌కు అతడి సోదరుడు ప్రకాశ్‌తో ఇంటి స్థలం విషయంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈ నెల 13వ తేదీన సంగీతకు ప్రకాష్ మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన సంగీత కుమారుడు సిద్దార్థ్ (13)ను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన సుభాష్ వెంటనే భార్య సంగీతకు ఫోన్ చేశాడు. గొడవల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయానని, అవి తగ్గేవరకు తిరిగి ఇంటికి రానని ఆమె చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంది. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



పుప్పాలగూడ టోల్‌గేట్ సమీపంలో సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్ స్తంభాలను తొలగించిన దృశ్యం

సోలార్ రూఫ్‌టాప్ సైక్లింగ్ ట్రాక్

స్తంభాలు తొలగింపు

ఔటర్‌పై ట్రాఫిక్ మళ్లింపు కోసమేనంటున్న అధికారులు

మణికొండ/ శేరిలింగంపల్లి, డిసెంబర్ 17: గచ్చిబౌలి ఔటర్ రింగురోడ్డు ప్రాంతంలో నానక్‌రాంగూడ టోల్‌గేట్ సమీపంలో ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డుకు ఆనుకొని ఉన్న సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్ స్తంభాలను తొలగించిన వీడియోలు మంగళవారం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడ లేని విధంగా దాదాపు 23 కిలోమీటర్ల మేర ఔటర్ చుట్టుపక్కల కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టకపోగా ఉన్న వాటిని ఇలా కూల్చివేస్తుందని సోషల్ మీడియాలో వైరల్ అయిన పోస్టుకు నెటిజన్లు కామెంట్లు చేశారు. హెచ్‌ఆర్‌డీసీఎల్ అధికారులు మొత్తం 14 స్తంభాలను తొలగించి 60 సోలార్ ప్లేట్లను తీసివేశారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నివారించేందుకే తొలగించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో మణికొండ, ల్యాంకోహిల్స్, చిత్రపురికాలనీ, పుప్పాలగూడ, మైహోం అవతార్ తదితర ప్రాంతాల వాసులు అవుటర్ మీదుగా మరింత సులభంగా ప్రయాణించేందుకు, అలాగే కనెక్టివిటీ ర్యాంపును నిర్మించేందుకు సైకిల్‌ట్రాక్‌ను తొలగించామని తెలిపారు. సైక్లింగ్ చేసుకునేవారు యథావిధిగా కొనసాగవచ్చని, ఎలాంటి అంతరాయం లేకుండా పనులను చేపడుతామని హెచ్‌ఆర్‌డీసీఎల్ అధికారులు పేర్కొన్నారు. మిగతా చోట్ల యథావిధిగా సైక్లింగ్ ట్రాక్ ఎప్పటిలాగే ఉంటుందని తెలిపారు.

తొలగించిన తర్వాత సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్

అర్జంటుగా.. పాపులర్ అయిపోవాలని!

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 17: నిమిషాల్లో గంటల్లో వేలాది లైకులతో ఉన్నఫళంగా పాపులర్ అయిపోవాలనే వారు రీల్స్ కోసం చేస్తున్న విన్యాసాలు అన్నీ ఇన్నీ కావు. అటువంటి రీల్స్ చేస్తూ రోడ్డుపై నోట్లు వెదజల్లి కేసులో ఇరుక్కుపోయాడో యువకుడు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్‌కు చెందిన భానుచందర్(35) అనే యువకుడు ఘట్ కేసర్ లోని ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 9 వద్ద 'మనీ హాంటింగ్ చాలెంజ్' అంటు రీల్స్ చేశాడు. '20 వేలు పడేస్తున్నాను. ఎవరైనా తీసుకోండి. గుడ్ లక్' అంటు రీల్స్ చేశాడు. ఆ తర్వాత సోషల్‌మీడియాలో ఆ రీల్‌ను పోస్ట్ చేశాడు. ఔటర్ రింగురోడ్డు నిర్వహణ సిబ్బంది ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని న్యూసెన్స్ కింద ఫిర్యాదు చేశారు. కాగా అవి అసలైన నోట్లా నకిలీ నోట్లా ఇంకా నిర్ధారణ అవలేదు. ఈ మేరకు ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

ఘట్‌కేసర్‌లోని ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ నంబర్ 9 వద్ద రీల్స్ చేస్తూ నోట్లు పడేస్తున్న యువకుడు

6వ అంతస్తు నుంచి కాలు జారి..

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17: ఓ అపార్టుమెంట్ నిర్మాణ పనులు చేస్తున్న కార్మికుడు ఆరో అంతస్తు నుంచి కాలుజారి పడి మరణించాడు. పేట్ బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా సావర్గడ్ గ్రామానికి చెందిన మహేశ్ దేవ్‌రావు షిండే(32) గత కొన్నేండ్ల కిందట నగరానికి వలస వచ్చి సెంట్రింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పనిలో భాగంగా పేట్ బషీరాబాద్‌లోని హర్ష ఆసుపత్రి వెనకవైపు ఓ బహుళ అంతస్తుల నిర్మాణం జరుగుతున్నది. సోమవారం షిండే 6వ అంతస్తులో నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశత్తు కాలుజారి కిందపడ్డాడు. తీవ్ర గాయాలపాలైన షిండేను ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మృతి చెందాడు. మృతుడి భార్య నమృత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమ్మించి.. నయవంచన

బంజారాహిల్స్, డిసెంబర్ 17 : పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి ఓ యువతిపై లైంగికదాడికి పాల్పడిన ఓ నిందితుడిని అందుకు సహకరించిన మరో వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్‌లోని ఓ యూట్యూబ్ చానెల్ కార్యాలయంలో మూడేళ్ల క్రితం రిసెప్షనిస్ట్‌గా చేరిన ఓ యువతి(25)తో అదే చానెల్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నవకాంత్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. పలు రంగాలకు చెందిన వ్యక్తులతో ఇంటర్వ్యూల కోసం వెళ్తున్న సమయంలో నవకాంత్ సదరు యువతిని కూడా తనతో పాటు తీసుకువెళ్లేవాడు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం ఓ గెస్ట్‌హౌజ్‌కు తీసుకువెళ్లిన నవకాంత్ ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో లైంగికదాడి చేశాడు. జరిగిన విషయం ఎవరికీ చెప్పవద్దని, త్వరలో పెళ్లి చేసుకుందామంటూ నమ్మబలికాడు. పెళ్లిపేరుతో నమ్మించి మరికొన్నిసార్లు అమెపై లైంగికదాడి చేసిన తర్వాత వేరే యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత బాధితురాలిని ఉద్యోగంలోనుంచి తీసేశాడు. ఈ తతంగమంతా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితురాలు నిర్ణయించుకోగా నటరాజ్ అనే వ్యక్తి రాజీ కుదుర్చుకుందామంటూ కేబీఆర్ పార్కు వద్దకు తీసుకెళ్లి ఆమెపై దాడిచేసి వెళ్లిపోయాడు. నవకాంత్ వద్ద నగ్నవీడియోలు ఉన్నాయని అవి బయటపెడితే జీవితం నాశనమవుతుందని అదే ఆఫీసులో పని చేస్తున్న మరో యువతి..బాధితురాలిని బెదిరించసాగింది. దీంతో తనపై లైంగికదాడికి పాల్పడిన నవకాంత్‌తో పాటు బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 11వ స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్-2025 అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.విక్రమ్‌కుమార్ నేతృత్వంలో క్రికెట్ టోర్నమెంట్ వేడుకలను టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు కరచాలనం చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఆట పోటీలకు హైదరాబాద్ జిల్లా ఉద్యోగులు పాల్గొనేలా అనుమతి ఇచ్చిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి, ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

- సుల్తాన్‌బజార్, డిసెంబర్ 17



నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు కార్తీక్‌కు గొలుసును అందజేస్తున్న ఏసీపీ శంకర్

పోగొట్టుకున్న బంగారు గొలుసు అప్పగింత

హిమాయత్‌నగర్, డిసెంబర్ 17 : పోగొట్టుకున్న రెండు తులాల బంగారు గొలుసును రెండు గంటల వ్యవధిలోనే నారాయణగూడ పోలీసులు గుర్తించి బాధితుడికి అప్పగిం చారు. సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ యు.చంద్ర శేఖర్, డీఎస్సై వెంకటేశ్‌లు తెలిపిన వివరాల ప్రకారం బర్కత్‌పురలోని శంకుతల సదన్ అపార్ట్ మెంట్‌లో నివాసం ఉండే ఎం.కార్తీక్ (17) మంగళవారం తన ఇంటి నుంచి బయలు దేరి నారాయణగూడలోని కాలేజీకి వెళ్తున్న క్రమంలో అతని మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసును పోగొట్టుకున్నాడు. దీంతో ఆందోళన చెందిన కార్తీక్ పోలీ సులకు ఫిర్యాదు చేయగా వెంటనే క్రైం పోలీసులు స్పందించి సీసీ పుటేజీలను పరిశీలిం చగా నారాయణగూడలోని ఓ కాలేజీ ముందు పడిపోయినట్లు గుర్తించి సంఘటన స్థలానికి వెళ్లి చూడగా బంగారు గొలుసు కన్పించింది.దీంతో బంగారు గొలుసును స్వాధీనం చేసుకుని బాధితుడు కార్తీక్‌కు తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899.
NT-326882

OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990.
NT-326901

PLOT FOR SALE



★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420.
NT-326810

★Limited Offer: కేవలం 2,75,000 రూ.లకు 121 Sq.yards (Gunta) Aleru కొలనుపాక దగ్గర 4 మామిడి చెట్లు, G + Community Free Maintain with Registration, 5 Sarees Free. Contact: 8121107121.
NT-337704

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146.
NT-326617

FLAT FOR SALE



★Sai Teja Challa Elite, Thukkuguda Beside HP Petrol Bunk Line, E, W, N/F 2 & 3BHK (1150 & 1895 S.Ft.), No GST & Ready to move. 8008747444 / 9010047444. New Year Offer Price.
NT-327353

HOUSE FOR SALE

★Tukaram Gate, Near Rio Point Hotel, 58 Sq.yds., G+3 House for Sale @ 1.10 Cr. Negotiation. Rent Coming 28K. Contact: 9966901862 / 9246967172.
NT-326911

WANTED



★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961.
NT-339206

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670.
NT-339207

CHANGE OF NAME

★I, SUNIL AGARWAL, R/o. Flat-1002, Q Block, Rainbow Vistas Rock Gardens, Green Hills Road, Moosapet, Cyberabad, Medchal-500 018. Changed My Name as SUNIL KUMAR AGARWALA, S/o. Jagannath Prasad Agarwala.
NT-337711

★I, PENCHALA SUJATHA, D/o. Ramanaiah, R/o. 1-52/1/168, Bhavanipuram Colony, Chandanagar, Rangareddy, Telangana-500 050. I have Changed My Name as KOOTHURU PADMAJA, W/o. Niranjan.
NT-326918

CHANGE OF NAME

★I, TATI RAVI, S/o. Tati Venkatesham, Mother Name Tati Jayalaxmi, H.No. 9-110/113/101, Gayatrinagar, Boduppal, Medchal District-500 092, TG. Changed My Name as THATI RAVI, S/o. THATI VENKATESHAM, Mother Name THATI JAYALAXMI.
NT-326621

★I, SHAIK YOUSUFUDDIN, S/o. Shaik Sulaiman, R/o. H.No. 6-1-342, 5/C Class, Khairtabad, Hyd-500 004, Telangana. Corrected as MOHAMMED YUSUF, S/o. Mohammed Sulaiman, Residence of H.No. 6-1-342, 5/C Class, Khairtabad, Hyd-500 004, Telangana.
NT-326620

★I, NISHAT MEHDI, D/o. Mir Hyder Ali, R/o. H.No. 22-2-740/3, 744, Flat No. 503, 5th Floor, Silver Heights Apartments, Noorkhan Bazar, Hyd-500 024, T.S. have Changed My Name to NISHAT HYDER.
NT-327127

LOST

★I, CHILUMULA RAGHU, S/o. Chandraiah Chilumula, Aged 21 Yrs., Occ: Pvt. Employee, R/o. H.No. 1-89/A, Arnakonda (V), Choppandandi (M), Karimnagar Dist., TG State-505 415. That I Lost My Original Passport bearing No: Y6736652 on 11-12-2024 at Shamshabad Bus Stand Area. If any found, please Call: 9347425190.
NT-337752

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205